**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : మార్చి 24, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

ఆర్యా!

**విషయం: ఎన్‌టిఆర్ వైద్య సేవలను కొనసాగించాలని కోరుతూ...**

ఎన్‌టిఆర్ వైద్యసేవల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 350కోట్ల బకాయిలను చెల్లించి, పేదలకు అందాల్సిన వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ (ఆశా)ప్రభుత్వంతో చర్చలు నిర్వహించినప్పటికీ బకాయిలు చెల్లించకపోవడంతో ఈ నెల 25 నుండి ఎన్‌టిఆర్ వైద్యసేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో వైద్యం చేయించుకోవాల్సిన అనేక పేద కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. వీరికి మరో ప్రత్యామ్నాయం కూడా లేదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చలు జరిపి, బకాయిలను చెల్లించి వైద్య సేవలు అందుబాటులో వుంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి